




# జనగణన కు క్షేత్ర స్థాయిలో బ్లాక్ లు ఏర్పాటు చేయండి

- ఈ నెల 10 లోపు మ్యాఫ్ లు సిద్ధం చేయాల్సిందే




**నేలకొండపల్లి, ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి :** మే 11 నుంచి జూన్ 9 వరకు జరిగే జనగణన కు సంబంధించిన బ్లాక్ ను వెంటనే ఏర్పాటు చేయాలని నేలకొండపల్లి తహాశీల్దార్ రాంప్రసాద్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శులు, జీపీవో లతో సోమవారం ప్రత్యేక సమావేశం I ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జనగనణ ను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతీ పంచాయతీలో 200 ఇళ్లకు ఒక బ్లాక్ గా ఏర్పాటు చేయాలని వాటికి తోడుగా మ్యాఫ్ ను తయారు చేయాలని సూచించారు. ఈ నెల 10 లోపు ఈ ప్రక్రియ ను పూర్తి చేయాలని సూచించారు. ఈ నెల 10 తరువాత ఎన్యూమరేటర్స్ కు శిక్షణ ఉంటుందని తెలిపారు. జీపీవో లు, పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర. సాయిలో బాక్ లు, మ్యాప్ లు సిద్ధం చేయటంలో నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో అందించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి సి. హెచ్.శివ, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవికుమార్, ఏఎస్ వో స్పందన, పంచాయతీ కార్యదర్శులు, జీవోలు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం ఏనాడు ఆలోచన చేయలేదు

- రైతులను దృష్టిలో ఉంచుకుని మొక్కజొన్న కేంద్రాల ఏర్పాటు
- రాష్ట్ర రెవిన్యూ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు
- దయాకర్ రెడ్డి.

**నేలకొండపల్లి, ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి :** రైతుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం ఏనాడు ఆలోచన చేయలేదని రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి పేర్కొన్నారు. మండలం లోని మోటాపురం లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...గత పాలకులు వ్యవసాయం ను పట్టించుకోకుండా వదిలేశారని అన్నారు. వరి వేస్తే ఉరే అన్న సందర్భం నుంచి నేటి ప్రజా 'ప్రభుత్వం గిట్టు బాటు ధరలతో పాటు, బోనస్ ను అందించి వ్యవసాయం ను ప్రోత్సాహిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, వ్యవసాయం యాంత్రీకరణ పనిముట్లు సబ్సీడీ పై అందిస్తున్నట్లు తెలిపారు. రైతుల ను దృష్టిలో ఉంచుకుని మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్న ట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల లో విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వహాకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సొసైటీ మాజీ చైర్మెన్ భాగం హేమంతరావు, కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, తన్నీరు కృష్ణమూర్తి, భద్రయ్య, నంబూరి రామారావు, గుడిమళ్ల మధు, వెంకన్న, బొందయ్య, వెంకటేశ్వర్లు, మంకెన వెంకటేశ్వరరావు, కడియాల నరేష్, చిట్యాల రమేష్, పగిళ్ల పృథ్వీ, యర్రబోయిన నర్సయ్య, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, వివిధ పంచాయతీ సర్పంచ్ లు పాల్గొన్నారు.



# యు.డి.ఎఫ్ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పొంగులేటి, మట్టా ప్రచారం

## కేరళలో ప్రచారం చేసిన డాక్టర్ మాట్టా

**సత్తుపల్లి ఏప్రియల్ 06(ప్రజా జ్యోతి )** కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలో యు.డి.ఎఫ్ అభ్యర్థుల విజయం కోసం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తోపాటు, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సోమవారం ముమ్మర ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం చేస్తూ, హస్తం గుర్తు చూపిస్తూ, ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పడిన మలి రోజు నుండి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని, మీరంతా కాంగ్రెస్ పై ఓటు వేసి అభ్యర్థులను గెలిపిస్తే, నిరుపేదను కచ్చితంగా అభివృద్ధి చెందుతారని ప్రచారం చేశారు. అలప్పుజ, మావేలీకేరి,అదూర్,అంబలపూజా, నియోజకవర్గంలో పర్యటించి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపం, జాప్యాన్ని సహించేది లేదు

- మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం



**మధిర, ప్రజాజ్యోతి** రాష్ట్రంలోనే మధిరను అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తపిస్తున్నారని ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు డిప్యూటీ సీఎంతో పాటు మధిర మున్సిపాలిటీ పాలకవర్గం విశ్రమించబోనని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం స్పష్టం చేశారు.మధిర మున్సిపాలిటీలో శరవేగంగా జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ సుజాత మాట్లాడుతూ,అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపం, జాప్యాన్ని సహించబోనని, దీనికి అధికారులే బాధ్యత వహించాలన్నారు. పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ హుస్సేన్,యూజిడి అధికారులు,వార్డు కౌన్సిలర్ రమణ నాయక్,యు జి డి కాంట్రాక్టర్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తా... రెహనా కమల్

- పైప్ లైన్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్



**సత్తుపల్లి ఏప్రియల్ 06(ప్రజా జ్యోతి )** మున్సిపాలిటీ పరిధి లోని 18,23 వార్డులలో అభివృద్ధి పనులు జరుగు తుండటంతో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ సోమవారం పనులను పరిశీలించారు. వార్డులలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పైపులను పనులు, మురుగు కాలువలు,డ్రైనేజీ క్లీనింగ్,నూతన పైప్ లైన్ విధానాన్నిక్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైనేజీ పరిశుభ్రంగా ఉండాలని, ప్రజలకు మంచినీటికి అసౌకర్యం ఏర్పడ వద్దని, పనులలో కచ్చితంగా నాణ్యత పాటించాలని, డ్రైనేజీ శుభ్రంగా ఉంటే దోమలు రాకుండా, ప్రజలకు అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయని వార్డులు కలియ తిరుగుతూ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ,ఏఈ సురేష్,వార్డ్ కౌన్సిలర్లు మానస రాము, వీరివాడ అపర్ణ,మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# ఆరు గ్యారంటీలు...420 హామీలు విస్మరించిన కాంగ్రెస్

- కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి





**నేలకొండపల్లి, ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి :** ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు..420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించారని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని పలు గ్రామాలలో పార్టీ ఆవిర్భావ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమం ను గాలికొదిలి...పాలకులు సొంత ఏజెండా ను అమలు చేసుకుంటున్నారని ఆరోపించారు. 47 ఏళ్లలో బీజెపీ అత్యుత్తమ ప్రతిభకలిగిన ప్రధాన మంత్రులను అందించినట్లు తెలిపారు. ఇందిరమ్మ గృహాలకు మూడు రంగులు వేస్తేనే ఫైనల్ బిల్లు ఇస్తామని చెప్పటం దివాలాకోరు తనం కు నిదర్శనం అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్న విషయం ను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించటం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు షేక్ షర్ఫుద్దీన్, నాయకులు దుర్గారావు, రవికుమార్, కృష్ణారావు, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు. సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మోహినుద్దీన్, పుట్టా సత్యనారాయణ, కందరబోయిన వెంకటరమణ, కొదమగుండ్ల స్వామిదాసు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న సుబ్లేడు గ్రామస్తులు

- నష్టపరిహారం కోసం కలెక్టర్ ను ఆశ్రయించిన బాధితులు

**తిరుమలయపాలెం 6 ఏప్రిల్ (ప్రజా జ్యోతి)** తిరుమలయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలో రోడ్డు విస్తరణ, డ్రైనేజీ నిర్మాణ పనులు గ్రామస్తుల జీవితాల్లో ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. అభివృద్ధి పేరుతో చేపడుతున్న ఈ పనుల కారణంగా పలువురు తమ సొంత ఇళ్లను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని బాధితులు వాపోతున్నారు.అధికారులు నిర్వహించిన డీమార్కేషన్ ప్రక్రియలో భాగంగా కొన్ని ఇళ్లు రోడ్డు పరిధిలోకి వచ్చాయని గుర్తించి, వాటిని కూల్చివేయాల్సి వస్తుందని సమాచారం ఇవ్వడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ ఇళ్లు కూల్చివేయాల్సి వస్తోందని తెలుసుకున్న కుటుంబాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.బాధితులు చెబుతున్నదేమిటంటే – “మేము చాలా కష్టపడి, అప్పులు చేసి ఇళ్లు కట్టుకున్నాం. రోజువారీ కూలీ పనులు చేసి ఒక్కొక్క రూపాయి కూడబెట్టి నిర్మించుకున్న ఇళ్లు ఇప్పుడు రోడ్డు విస్తరణ పేరుతో పోతున్నాయి. ఇల్లు కోల్పోతే మాకు నివాసం లేకుండా పోతుంది. అప్పులు ఎలా తీర్చాలో కూడా తెలియడం లేదు” అని కన్నీటి పర్యంతమయ్యారు.ఈ నేపథ్యంలో సుబ్లేడు గ్రామానికి చెందిన గంధసిరి సత్యం (తండ్రి మైసయ్య), గుంజ యలమంద (తండ్రి కనకయ్య), బత్తుల వీరస్వామి, గంధసిరి కిరణ్, ఉల్లి శ్రీనివాస్, మెట్టు స్వరాజ్యం, పి. రామన్న, జి. రంగయ్య, కామన్ల సైదులు, భువనగిరి వెంకటేశ్వర్లు, కాశం వెంకటేశ్వర్లు, కాశం సూరయ్య, గంధసిరి పిచ్చయ్య, నారగాని వినోలియమ్మ , బండారు ఉపేందర్, గంధసరి సురేష్ , గంధసిరి ఎల్లమ్మ, బండారి బుచ్చయ్య, బత్తుల తిరపయ్య, తిరుపమ్మ,తదితర బాధితులు , సుబ్లేడు మాజీ సర్పంచ్ ముఖ్య భూక్య వీరన్న, జిల్లా కలెక్టర్ ను కలిసి తమ సమస్యను వివరించారు.రోడ్డు విస్తరణకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ ఇళ్లు కోల్పోతున్న వారికి తగిన నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. నష్టపరిహారం లేకుండా ఇళ్లు కూల్చివేస్తే తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని వారు హెచ్చరించారు.



## మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

- బండారు నరసింహారావు





**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** పిఏసిఎస్ సొసైటీ ఎర్రుపాలెం ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ప్రారంభించినారు. ఈ సందర్భంగా చైర్మన్ బండారు మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వం రైతు సంక్షేమం కోరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన మాటకు కట్టుబడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శివారెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,సర్పంచ్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మా కమిటీ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు

## మానసిక వికలాంగులకు అన్న వితరణ



**మధిర ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు మెంబర్ మరియు వైస్ చైర్మన్ కోన ధని కుమార్ కుమారుడు యూఎస్ఏ లో ఉంటున్న కోనా రోహిత్ గుప్తా జన్మదినము సందర్భంగా సోమవారం మధిర లోని ఆదరణ సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసి కేక్ కట్ చేసినారు.రోహిత్ పుట్టినరోజు శుభాకాంక్షలు, తెలియజేస్తూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము – నిస్సి హరిణి (ఆదరణ సేవాసదనం నిర్వాహరాలు ) అన్నారు .ఈ అన్న వితరణ కార్యక్రమంలో కోనా ధనికుమార్ కోనా సుచరిత ముఖ్య అతిథులుగా వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనిల్ నెహ్రూ కరివేద సుధాకర్ , పల్లపోతు ప్రసాద్ తూమాటి నవీన్ సిద్ధంశెట్టి సందీప్ బాహటం వనజ శ్రీనివాస్ భాను ప్రసాద్ వేముల వీరభద్రరావు నరేష్ మణికంఠ అఫ్రోజ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## పాము సిల్వరాజుకు అండగా ఉంటా మందకృష్ణ మాదిగ

- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకుల పరామర్శ



**ముదిగొండ ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి )**ముదిగొండ మండలం పండ్రేగుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ప్రస్తుత సర్పంచి భర్త అయిన పాము శిలువరాజు ని గత కోద్దిరోజుల క్రితం అకతాయిలు కిడ్నప్ చేయటం జరిగింది. అట్టి విషయం తేలుసుకోని ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా రాష్ట్రా నాయకులు పరామర్శించించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జాతీయ నాయకులు ఏపూరి వేంకటేశ్వరావు మాదిగ, వంగూరి అనందరావు మాదిగ, పగిడి కత్తుల ఇదయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అద్యక్షుడు కురపాటి సునీల్ మాదిగ, జిల్లా నాయకులు గూడూరి వీరాస్వామి మాదిగ, జోన్నలగడ్డ మనేష్ మాదిగ, కట్టకూరి సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ముదిగోండ మండల అద్యక్షుడు బోడ్డు అనిల్ మాదిగ, ఎం ఎస్ పి మండల అద్యక్షుడు పడిశాల నాగేశ్వరావు మాదిగ, కట్టకూరి నాగరాజు మాదిగ, ఇరుగు రమేష్‌మాదిగ,యండ్రాతి గోపాలరావు, ముత్తారం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు కుక్కల గోపి, విహెచ్పిఎస్ ముదిగోండ మండల అద్యక్షుడు గుంజులూరి రాంబాబు అందరు కలిసి శిలువారాజు కిడ్నప్ విషయం గురించి తేలుసుకోని చరావాణి ద్వారా మందా క్రిష్ణ మాదిగ తో మాట్లాడి మీకుటుంబానికి అన్నివేళలా ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని మీరు మీకుటుంబం అదైర్య పడవద్దని మందా క్రిష్ణ మాదిగ గారు దైర్యం చేప్పడం జరిగింది.

## బాధిత కుటుంబానికి సిపిఎం నాయకులు పరామర్శ



**ముదిగొండ ఏప్రిల్ 6( ప్రజా జ్యోతి )**ముదిగొండ మండలం పెదమండవ గ్రామానికి చెందిన కుక్కల లక్ష్మి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందటం జరిగింది. వారి దశ దిశ కార్యక్రమానికి హాజరై నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో అమ్మపేట సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి నంబూరి వెంకటేశ్వరరావు, అమ్మపేట మాజీ సర్పంచ్ ఊటుకూరి గోపయ్య, ఊటుకూరి యాలాద్రి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి వడ్డెల్లి కిరణ్ పాల్గొన్నారు.

## శ్రీనివాసరెడ్డి మృతికి నివాళులు అర్పించిన కొత్తపల్లి గురు ప్రసాద్



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని రామన్నపాలెం పోస్టల్ డిపార్ట్మెంట్ లో పని చేస్తూ ఆకస్మికంగా మరణించిన ముక్కర శ్రీనివాసరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించిన గురుఫౌండేషన్ చైర్మన్ టిఆర్ఇఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి గురుప్రసాద్ , శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని ఓదార్చి దైర్యం చెప్పారు, ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు మదన్మోహన్ రెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్, రైల్వే ఉద్యోగి గుర్రాల బసివిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబు రావు , కొత్తపల్లి యోబు తల్లపు రెడ్డి రాఘవ రెడ్డి తదితరులు ఉన్నారు.